# ఎం. మస్తాన్‌రె

"ఇప్ప టికైనా మీరు వాళ్లపైన ( ) చూపులు మరల్చండి"

అంటూ మా ఆ ఁడ గట్టిగా హెచ్చ రించేంతవరకూ నా దృష్టిని ఆ

జంట చేస్తున్న ర సిపి చేష్టలపైనుం మరల్చలేకపోయాను.

ట్రైను కోయంబత్తూ ర్‌లో ఆ భార్యాభర్త అల్లరి, ఆగడాలు నన్ను అంతగా ప్రభావి తుణ్ని చేసేందుకు కారణం, వాళ్ల ప్రవర్త శృతిమించడమే కాక అప్పుడప్పుడూ అపశృతులు పలికడ మే!

నేనే కాదు, ఆ కంపార్ట్‌మెంట్‌లో సగంమందికి పైగా ఆడామగా, చిన్నా పెద్దా అనే తేడాలే కుండా అందర్నీ ఆ దృశ్యాలు ఆకట్టుకుం టున్నాయి.

హౌరా, తిరుపతి రైల్లో యవ్వనంలో అడుగుపెట్టిన ఇద్దరు పిల్లలతో, జీవితానుభ సారాన్ని పిండి అవ కాశం దొరికినప్పు డల్లా నాకు బోధించే ఇల్లాలితో ప్రయాణి స్తున్న నాకు ఎదగీ ఎద గని సంస్కారంతో ఎదురుగా ఆ ఇద్దరూ చేస్తున్న మితిమీరిన శృంగార చేష్టలు ఓ పక్క కంపరంగా వున్నా మరో వంక కుతూహలం కలిగిస్తు న్నాయి.

మెడలో మంగళసూ త్రాలు కనబడేలా కొత్త పసుపుతాడు, కాళ్లకు మెరిసే వెండ పట్టీలు, మట్టెలు, అరచేతు

లకు, పాదాలకూ పూసిన గోరింటాకు, శరీరంలో కొద్ది కదలిక కు సైతం సంగీతం వినిపించగల గలగలలాడే గాజులు, ఆ యువతి గోరింటాకు అని పెళ్లికూతురని చెబుతున్నాయి. అతను మాత్రం పెళ్లికొడుకులా లేదు. సింపుల్‌గా వున్నాడు నవయవ్వనంలోనూ లేడ... అని నడివయస్కుడూ కాదు. రాత్రి వాళ్ళు రైలు ఎక్కినప్పుడు గమనించలేదు ... ఉదయం నుంచి వాళ్ల

రాసలీలలకు ఆకర్షితుడనై, విజయవాడలో కొన్న పత్రికను మనసుపెట్టి ఒక్కవాక్యమైనా చదవలేకపో న్నాను.

★ ★ ★

పట్టపగలు అన్ని స్టేషన్లలోనూ ఆగుతూ మా సహ నాన్ని పరీక్షిస్తూ నిదానంగా పరుగెత్తే రైలులో సైడ్ అప్పర్ బెర్త్ అనే జంకులేకుండా కాసేపు అతని ఒళ్లో ఆమె, ఆమె ఒళ్ళో అతను, అతని గుండెల మీద ఆమె ముఖం, ఆమె తల మీద అతని గడ్డం. ఓరగా మాకేసి చూసి, ఎవరమూ గమనించ లేదనుకుని, ఒకరిచెవులు, ముక్కూ మరొకరు కొరుక్కోవడం, రెప్పపాటు నా దొంగముద్దులు. అతని శృంగార చలోక్తికి ఆమె అతని మీద పడి నవ్వడం. కొ పక్కపక్కన, మళ్లీ ఎదురెదురుగా... ఒకరి కాళ్లమీద మరొకరి కాళ్ళు వేసు మాట్లాడుకోవడం, కవ్వించుకోవడం. నాకైతే ఓ మళయాళం చూసినట్టుంది.

రైలు బాపట్ల దాటు



అతను ముందు బాత్‌రూమ్ వైపు కదిలాడు. కాసేపాగి ఆమె అతని వెంటే...

కాసేపు విరామం. మళ్లీ మా ఎదుటి సీట్లో అవే దృశ్యాలు.


చిట్రగుంట స్టేషన్‌లో మధ్యాహ్నం భోజనం వచ్చింది. ఒకరిప్లేటులోది మరొకరు గోముగా గోరుము ద్దలు తినిపించుకున్నారు. నాకు వాళ్ల ప్రేమ అంతుచిక్కడం లేదు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వాళ్లయితే, పెళ్లయ్యాక ఇంకా ఇంత ప్రేమ మిగిలివుంటుందనుకోను. అనుభవం మీద తెలుసుకున్న సత్యం. ఒకవేళ పెద్దవాళ్ళు కుదిర్చిన వివాహ అయితే ఇంత త్వరగా పాలూ నీళ్లలా, ఉప్పూపప్పులా కలి రని అనుకోలేకపోతున్నాను. ఒకవేళ రెండూ కలగలిసిన బాపతేమో! ప్రేమ గుడ్డిదం

## అడల్ట్స్ ఓన్లీ కథ!

టారు. ప్రేమించుకునేవాళ్ళు గుడ్డి ...ళ్ళో, వాళ్ల ప్రేమావిష్కరణను చూసేవా...) గుడ్డివాళ్ళో... వీరి ప్రవర్తన అంతు ...ట్టడం లేదు. వాళ్లకు తోటి ప్రయాణికుల ...న్నా రన్న ధ్యాస లేనట్లుంది. అసలు ఈ ...పంచమే వాళ్లది కానట్లుంది.

ఇంత ప్రేమ నా పెళ్లయిన కొత్తల... నాకెందుకు అనుభవంలోకి రాలేద...? అని బాధపడ్డాను. పదిమందిలో ఇలా ...లూ మగల్లా అన్యోన్యంగా మసలుకోవ...ని నాకూ కోరిక ఉండేది. పల్లెటూరు ...పిల్ల మా ఆవిడ సహకరిస్తేనా! ఇప్పటి...చుట్టు పక్కల చూడకుండా తన భుజం...ద చేయి వేస్తే చాలు. కస్సుబుస్సుమ...టుంది. అప్పుడు ఆమె చూసే చు...పులకు 'చింతామణి' లోని డై...గులా నేను అగ్గి, బుగ్గి, దుమ్మై, ధూళై గాలిలో కల...పోవాల్సిందే. నాలుగు గోడల మధ్యే నానా సిగ్గులూ పడే తనతో ఇలా నలుగ...ు మధ్యలో ముచ్చట్లా అవ్వ!

'ఆ బంధం' పవిత్రంగా ఉండా...లంటుంది. 'దాని' కొక సమయ...మూ, సందర్భమూ ఉండాలంటుంది. పట్టపగలు బట్ట...యలు చేసి ఇలా ప్రవర్తిస్తే మ...నుషులకూ, పశువులకూ తేడా ఏమిటి?' అని సణుగ...ుతూ వాళ్లిద్దర్నీ అంగవస్త్రాలు ...ంచిన ఆదిమానవుల్లా చూసి విసిగి పై బెర్తుకెక్కి ...పకుంది. పిల్లలు కిటికీ పక్క... కూర్చుని 'కౌన్ బనేగా కరోడ్‌పతి' పుస్తకంలోని ప్ర...లతో కాలక్షేపం చేస్తున్నారు.




రైలు రేణిగుంట దాటడంతో ప్రయాణికులు ఎవరి లగేజీ వారు సర్దుకుంటున్నప్పుడు ఆ జంట ఫీలింగ్స్ చూస్తే, వాళ్ళ కలివిడితనానికి కన్ను కుట్టక మానలేదు.

తిరుపతి స్టేషన్‌లో అప్పటికే మాకోసం ఎదురుచూస్తున్న బావగారి సహాయంతో లగేజీ దించి వాళ్లింటికి చేరుకున్నాం.

★ ★ ★

తరువాత విశాఖ చేరుకున్న కొన్నాళ్లకు మా అబ్బాయి పర్సుతో పాటు డ్రయివింగ్ లైసెన్స్ కూడా పోగొట్టుకుంటే రిపోర్టు ఇచ్చేందుకు పోలీసు స్టేషన్‌కు వెళ్లాను. హెడ్డుగారితో మాట్లాడుతూ యధాలాపంగా లాకప్‌రూమ్ వైపుచూసి నివ్వెరపోయాను.

సందేహం లేదు! ఆమే!

అనుమాన నివృత్తికోసం మళ్లీ చూసాను.

ఆమే! మా తిరుపతి ప్రయాణంలో కనిపించిన కొత్తపెళ్లికూతురు.

సినిమాల్లోలా భర్త శాడిస్టుగా మారితే అతడ్ని చంపి ఈమె అరెస్టయిందా? లేక ఈమెపై పరాయివ్యక్తి అత్యాచారం చేయబోతే, నిజజీవితం గనుక భర్త రక్షించలేకపోతే ఆ అగంతకుడ్ని తనే మట్టుపెట్టి 'శీలం' విలువ చాటిచెప్పి లాకప్‌లో నిలబడిన వీర నారీమణా?

నా చూపులూ, ఆలోచనలూ ఆమెను తాకాయేమో! నన్ను చూసి గుర్తు పట్టిందేమో! 'అదే మాదిరిగా' అలవోగ్గా నవ్వింది!

కోడలు వచ్చే కొడుకున్న నాకు ఆ నవ్వుకు అర్థం తెలియక అవస్థపడుతుంటే, హెడ్డుగారు నావైపు చూసి చిన్నగా నవ్వుతూ ఆ బ్రహ్మరహస్యాన్ని విప్పారు.

ఆమె హైటెక్ వ్యభిచారం చేసే ఓముఠా సిండికేట్‌లో ఏక్టివ్ మెంబరుట! రైల్లో దూర ప్రయాణం చేసే కొందరు 'కలియుగ ప్రవరాఖ్యులు' 'అన్ని విధాలా' కాలక్షేపం కావాలనుకునేవారు, ఇటువంటి సుందరాంగులను రైలు టిక్కెట్టుతో పాటు బుక్ చేసుకుంటారుట! వీళ్ళు ఎవరికీ అనుమానం రాకుండా 'కొత్త పెళ్లికూతురి'లా ముస్తాబయి వాళ్లను కోరుకున్న వాళ్లతో వెళతారుట! తిరుగుప్రయాణంలో వీళ్ళు మాత్రం నవవధువులేనుట! వరుడు మాత్రం మారుతుంటాడుట! నగరంలో ఇప్పుడిప్పుడే వేళ్ళూనుతున్న ఈ విష సంస్కృతి తీగెలాగితే ఈమె దొరికిందట! ఇంటర్'నెట్' లాగుతుంటే ఇంకొంతమంది పలుకుబడి గల పెద్దవాళ్ల పేర్లు వెలుగులోకొస్తున్నాయట! ఈ హైటెక్ 'స్కాం'లో ఏ రాజకీయ హస్తమూ లేకుంటే త్వరలోనే 'శుభం' కార్డు పడుతుందట!

కాసేపు నాకు నోటమాట రాలేదు.

'ప్రేమికులైనా, నవదంపతులైనా 'ఆ బంధం' పవిత్రమైనది. ఇంత బాహాటంగా వెకిలి చేష్టలు చేయడం వెర్రినాగరికత' అంటూ మా ఆవిడ చెప్పిన 'సుభాషితం' నా మదిలో మెదులుతుండగా పోలీస్‌స్టేషన్‌లోంచి బయటకు నడిచాను.

తిరుపతిలో అప్పుడు సామాన్లు సర్దుకోవడంలో పట్టించుకోలేదు గానీ మొగుడూ పెళ్ళాలుగా చెలామణ అయినవాళ్ళు స్టేషన్‌లో దిగిన తరువాత ఒకరుముందు ఆ తరువాత ఇంకొకరు నిష్క్రమించడం నా కళ్లముందు మెదుల్తోంది.

★



## 'సెక్స్'స్ ఫుల్ కబుర్లు

ఈమధ్య థాయిలాండ్‌లోని కొందరు మహిళలు తమ భర్తలు పక్కదారి పట్టి, సెకండ్ సెటప్‌లు, థర్డ్, ఫోర్త్ సెటప్‌లు పెట్టడంతో రివర్స్‌గేర్ వేశారట.

● అర్ధరాత్రుళ్లు పక్కింటి మగాళ్ళ పేర్లను కావాలనే పలవరిస్తున్నారుట. దాంతో బిక్కచచ్చి అనుక్షణం తమ భార్యలకు కాపలా కాయాల్సి వస్తుందిట. సదరు భర్తగార్లకి.

● తమ భర్తలు వేరే సెటప్ పెట్టడానికి తాము కూడా కారణమని గుర్తించిన కొందరు మాత్రం... కొంత సమయాన్ని సెక్స్ లైఫ్ కోసం కేటాయించి, భర్త వచ్చేసరికి సింగారించుకొని వుంటున్నారట.

● ఎంత బిజీగావున్నా, రాత్రుళ్లు మాత్రం పెర్సనల్ లైఫ్‌కి కేటాయించాలని కొంతమంది దంపతులు పరస్పర అవగాహనకు వచ్చారుట.

వెల్, చూశారా! సెక్స్ కోసం ఎన్ని తాపత్రయాలో?

– విరజ